RNI No.TELTEL/2023/12249

# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం..... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

సంపుటి : 02 సంచిక : 155 వెల: 4/-

విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాద్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

Dr. RAHUL KUMAR 9989834020

K. Naveen Kumar 94406 53413



## తొక్కిసలాట ఘనటపై పోలీసుల కేసు నమోదు

- దర్యాప్తును సిఐడికి అప్పగించిన ప్రభుత్వం
- ఘటనపై మెజిస్ట్రీరియల్ విచారణకు ఆదేశం



**బెంగళూరు జూన్5 :** హైదరాబాద్ పల్స్

ఆర్సీబీ విజయోత్సవాల వేళ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11మంది మృతి చెందిన ఘటనలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఘటనపై సమాచార హక్కు కార్యకర్త స్నేహమయి కృష్ణ ఇచ్చిన ఫిర్యాదుపై కబ్బన్ పార్క్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆర్సీబీ, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ డీఎన్ఏ ఎంటర్-టైన్‌మెంట్ నెట్‌వర్క్స్, కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ సహా తొక్కిసలాటతో సంబంధం ఉన్న పలువురిపై కేసు

➤ మిగతా 2వ పేజిలో..

## వచ్చే నాలుగేళ్లలో ఐదు కోట్ల మొక్కలు నాటడం లక్ష్యం

- పర్యావరణ పరిరక్షణలో ఎపిని అగ్రగామిగా నిలబెడతాం
- వచ్చే ఏడాదికల్లా ప్లాస్టిక్ వినియోగం లేకుండా చేస్తాం
- వ్యర్థాలతో విద్యుత్ ఉత్పత్తికి ప్రాధాన్యం ఇస్తాం
- రాఖీ రోజున అన్నల నక్షత్రానికి అనుగుణంగా విత్తనాల పంపిణీ
- వనజీవి రామయ్య స్ఫూర్తిని మువలేము
- పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో చంద్రబాబు
- పవన్ కళ్యాణ్‌తో కలసి మొక్కలు నాటిని బాబు



**అ వ ం ా వ తి , జూ న్ 5 :**హైదరాబాద్ పల్స్

వచ్చే నాలుగేళ్లలో ఐదు కోట్ల మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. రాజధాని అమరావతి పరిధిలో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతవరం గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. మొన్నటి వరకు వనజీవి రామయ్యను చూశామని.. ఆయన లేకపోయినా ఇప్పుడు నల్లమల పరిరక్షణ కోసం అంకారావు కృషి చేస్తున్నారని అన్నారు. ఈరోజు ఒక్కరోజే రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటుతున్నామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవాలన్నారు. రాయలసీమ ప్రాంతంలో హార్టికల్చర్ బాగా అభివృద్ధి

➤ మిగతా 2వ పేజిలో..

## మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ

- ఎన్‌కౌంటర్‌లో మరో అగ్రనేత సింహాచలం మృతి
- నెలలోపే నంబాల తరవాత మరో అగ్రనేత హతం
- సింహాచలంపై కోటి రివార్డు ఉన్నట్లు పోలీసుల ప్రకటన

**రాయ్‌పూర్,జూన్5 :** మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. అయితే ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మృతి చెందారు. వారిలో కేంద్ర కమిటీ సభ్యుడు టెంటు లక్ష్మీ నరసింహాచలం అలియాస్ గౌతమ్ ఉన్నారు. ఆయన తలపై రూ. కోటి రివార్డు ఉంది. ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు కీలక మావోయిస్టులు మృతి చెందినట్లు తెలుస్తోంది. జిల్లాలో విస్తరించిన నేషనల్ పార్క్‌లో కాల్పులు కొనసాగుతున్నాయి. నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భారీగా మావోయిస్టులు ఉన్నట్లు- భద్రతా బలగాలకు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో భద్రతా బలగాలు ఆ ప్రాంతానికి చేరుకుని కూంబింగ్ చేపట్టాయి. ఈ విషయాన్ని గమనించి భద్రతా బలగాలపైకి మావోయిస్టులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులకు దిగాయి. పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం ఆయన స్వగ్రామం. కాగా, ఈ ఘటనలో పలు ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మావోయిస్టు అగ్రనాయకుడు నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ జరిగిన నెలరోజుల్లోపే ఆ పార్టీకి మరో భారీ ఎదురు దెబ్బ తగిలింది. బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తెంటు- లక్ష్మీ నరసింహాచలం మృతిచెందాడు. అతడు సుధాకర్‌గా పార్టీలో ప్రసిద్ధి చెందాడు. అతడికి గౌతమ్, ఆనంద్, చంటి బాలకృష్ణ రామరాజు, సోమన్న అనే మారు పేర్లు ఉన్నాయి. ఆయన స్వస్థలం ఏలూరు జిల్లా చింతలపూడి మండలం

➤ మిగతా 2వ పేజిలో..

## ఇథనాల్ కంపెనీకి వ్యతిరేక ఆందోళన

**57మందిపై కేసులు నమోదు చేసిన పోలీసులు.. 12మంది అరెస్ట్..రిమాండ్‌కు తరలింపు**

**జోగులాంబ గద్వాల,జూన్5 :** హైదరాబాద్ పల్స్

గద్వాల జిల్లా రాజోలి మండలం, పెద్ద ధన్వాడ గ్రామ సమీపంలో 35 ఎకరాల్లో గాయత్రి ఇథనాల్ కంపెనీ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ చేపట్టిన ఆందోళన కేసులో 57 మంది రైతులపై కేసులు నమోదు చేశారు. అందులో 12 మంది రైతులను గురువారం రిమాండ్‌కు తరలించగా 40 మంది రైతులు పరారీలో ఉన్నారని, 5 మందికి నోటీసులు ఇవ్వడం జరిగిందని పోలీసులు తెలిపారు. ఫ్యాక్టరీ నిర్మాణం దగ్గర 12 గ్రామాల రైతులు కంపెనీ నిర్మాణం చేపట్టే ప్రదేశంలో భారీ వాహనాలను, యంత్ర సామాగ్రిని, కూలీల పూరి గుడిసెలు, కంటైనర్లను తగులబెట్టి సుమారు రూ 40 లక్షల ఆస్తిని నష్టపరిచినట్లు- యజమాని మంజునాథ్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికి 57 మందిపై కేసు నమోదు చేయగా 12 మందిని గురువారం అరెస్ట్ చేసి గద్వాల కోర్టులో హాజరు పరచి రిమాండ్‌కు తరలించారు. తెలంగాణ రాష్ట్రంలో నేటికి ఆంధ్ర పెత్తనం ఇంకా పోలేదనడానికి ఈ సంఘటనే నిదర్శనమని, పచ్చని పొలాలో చిత్తూరు జిల్లా మదనపల్లి టౌన్‌కు చెందిన కంపెనీ నిర్వాహకుడు మంజునాథ్ ఇథనాల్ కంపెనీ తెచ్చిన మంట 12 మంది గ్రామాల రైతులు పిల్ల, జల్ల, గూడు విడిసిన పక్షులా బతుకులు ఛిద్రమయ్యాయి. ఈ దుస్థితికి తెచ్చిన యజమానిపై గ్రామాల ప్రజలు మండిపడుతున్నారు. ఇథనాల్ కంపెనీ వద్దని పలుసార్లు జిల్లా కలెక్టర్‌కు, ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకున్నా మాపై, మా 12 గ్రామాల రైతులపై చిత్తశుద్ధి లేకుండా కంపెనీకి వత్తాసు పలికే అధికారులు, నాయకులపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు- తెలుస్తోంది. ఈ సంఘటనలో 40 మంది రైతులపై కేసులు నమోదు కాగా గురువారం గద్వాల కోర్టులో హాజరు పరచి 12

➤ మిగతా 2వ పేజిలో..

## 25 కోట్లమందిని పేదరికం నుంచి బయటపడేశాం

- ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎన్‌డిఎ కృషి..
- ఎక్స్ వేదికగా ప్రధాని మోడీ వెల్లడి



**న్యూఢిల్లీ,జూన్5 :** హైదరాబాద్ పల్స్

పేద ప్రజల సంక్షేమానికి ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ గురువారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వెల్లడించారు. ప్రజలను పేదరికం నుంచి బయట పడేయటానికి, వారు స్వయంసమృద్ధి సాధించేందుకు ఎన్‌డీఏ దశాబ్ద కాలంగా సాగిన పాలనలో పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొన్నట్లు తెలియచేశారు. 25 కోట్ల మందికి పైగా పేదరికం నుంచి బయట పడ్డారని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ గౌరవంగా జీవించడానికి వీలుగా.. సమ్మిళిత, స్వయంసమృద్ధి భారత్‌ను తయారుచేసేందుకు ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తాము ప్రవేశపెట్టిన అన్ని పథకాలు పేదల జీవితాలను మార్చాయన్నారు. పీఎం ఆవాస్ యోజన, పీఎం ఉజ్వల యోజన, జన్‌ధన్, ఆయుష్మాన్ భారత్ వంటివి ప్రజలకు ఇళ్లు, స్వచ్ఛమైన ఇంధనం, బ్యాంకింగ్, హెల్త్‌కేర్, గ్రామాల్లో మౌలిక వసతులను కల్పించాయి. మోదీ సర్కార్ 3.0 ఏర్పడి జూన్ 9 నాటికి ఏడాది పూర్తి కానుంది. దీంతో ఆయన 11 ఏళ్లపాటు నిరంతరాయంగా ప్రధాని పదవిలో కొనసాగినట్లవుతుంది. ఈసందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన

➤ మిగతా 2వ పేజిలో..

## నేటి నుంచి కాళేశ్వరం కమిషన్ విచారణ

- నేటి విచారణకు హాజరు కానున్న ఎంపి ఈటెల
- 9న హరీష్ రావు, 11న కెసిఆర్ విచారణకు హాజరు



**హైదరాబాద్,జూన్5 :** హైదరాబాద్ పల్స్

తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ విచారణను వేగవంతం చేసింది. ఈ క్రమంలోనే రాజకీయ నాయకులకు కూడా నోటీసులు ఇచ్చింది. వీరిని విచారించేందుకు గురువారం కాళేశ్వరం కమిషన్ హైదరాబాద్ కు చేరుకుంది. విచారణలో భాగంగా శుక్రవారం బిజెపి ఎంపి ఈటల రాజేందర్ ను ప్రశ్నించనుంది. తర్వాత ఈనెల 9న బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్‌రావు.. 11న మాజి సిఎం కెసిఆర్ ను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారించనుంది. కాళేశ్వరం ప్రాజెక్టు రూపకల్పన నుంచి ప్రారంభోత్సవం వరకు జరిగిన అన్ని అంశాలపై ప్రశ్నల వర్షం కురుపించనుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతలోపాలు, అవినీతి ఆరోపణలపై జస్టిస్ పిసి ఘోష్ నేతృత్వంలోని కాళేశ్వరం కమిషన్ శుక్రవారం నుంచి రాజకీయ ప్రతినిధులను విచారించనున్నది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో లోపాలు, డిజైన్, నాణ్యత ప్రమాణాలు, ఆర్థిక అంశాలు వంటి వాటిపై కమిషన్ ఇప్పటికే నీటిపారుదల శాఖ ఇంజినీర్లను, రిటైర్డ్ ఇంజినీర్లను, నిర్మాణ సంస్థల ప్రతినిధుల నుంచి అఫిడవిట్లను

➤ మిగతా 2వ పేజిలో..

## మొక్కలు నాటుదాం.. పర్యావరణం కాపాడుదాం

- రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలను నాటే కార్యక్రమం
- పర్యావరణ సమతౌల్యతతోనే జీవన ప్రమాణాలు
- ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

**విజయవాడ,జూన్5 :** హైదరాబాద్ పల్స్

మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ, ప్రజల జీవన ప్రమాణాలు పెంచే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేస్తున్నాయని వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం, వనమహోత్సవం -2025 కార్యక్రమాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో విజయవాడ రూరల్ కొత్తూరు తాడేపల్లి వద్ద నగరవనం వద్ద మంత్రి సత్యకుమార్ యాదవ్, స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ డా.జి లక్ష్మీశ మొక్కలను నాటారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మొక్కలు నాటుదాం.... పర్యావరణాన్ని కాపాడుదాం... అనే వినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలను నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. మొక్కలను నాటి సంరక్షించడం ద్వారా పర్యావరణ సమతౌల్యత పాటు జీవన ప్రమాణాలు పెరుగుతాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో మొక్కలు నాటడం మాని చెట్లను నరికివేసేవారన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మొక్కలు నాటడాన్ని ప్రోత్సహిస్తున్నారన్నారు. కోవిడ్ సమయంలో ఆక్సిజన్ విలువను

➤ మిగతా 2వ పేజిలో..

# గంధమల ప్రాజెక్టును 03 టీఎంసీల సామర్థ్యం పెంచాలని కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా




- **కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను అరికట్టాలని వినతి పత్రం అందజేత.**

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 05 (యాదాద్రి భువనగిరి): ఖరీఫ్ సీజన్ లో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను అరికట్టాలని, బ్యాంకు రుణాలు ఇవ్వాలని కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయం ముందు ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా ఎ ఐ కె ఎం ఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కల్లెపు అడవయ్య, బేజాడి కుమార్, లు పాల్గొని మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది. రైతాంగం సాగుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన రైతాంగ సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉంది. వ్యవసాయ శాఖ అధికారులు ఎలాంటి వ్యవసాయ ప్రణాళిక లేకుండా గత ఐదు సంవత్సరాల నుండి కొనసాగిస్తున్నారు. దీనితో రైతాంగం ఏ భూములలో ఏమీ పంటలు వేయాలో తెలియక గందరగోళ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా మార్కెట్లో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ఉండటంతో రైతాంగం కొనుగోలు చేసి మోసపోతుంది. సంవత్సరంలో కనీసం ఐదు నుండి ఆరు లక్షల ఎకరాల వరకు దిగుబడి తగ్గి నష్టపోతున్నారు. రైతాంగంకు కావలసిన విత్తనాలను 20 శాతం మాత్రమే ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా అందజేస్తుంది. దీనిని ఆసరాగా చేసుకొని ప్రైవేట్, కార్పొరేట్ కంపెనీలు విచ్చలవిడిగా నాణ్యతలేని విత్తనాలను ఉత్పత్తి చేస్తున్న వీటిపై రైతాంగం ఆధారపడుతున్నారు. నాణ్యమైన విత్తనాలను రైతాంగానికి అందించాలని, కల్తీ విత్తనాలను అరికట్టాలని, విత్తనాలపై కార్పొరేట్, బహుళ జాతి కంపెనీల ఆధిపత్యమును అరికట్టాలని తెలియజేస్తున్నాం. 2014 నుండి విచ్చలవిడిగా రాజకీయ పార్టీలు రుణమాఫీలా ప్రకటనలు చేయడంతో బ్యాంకు లు రైతాంగానికి రుణాలు ఇవ్వడంలో వెనకబడుతున్నాయి. కావున బ్యాంకు రుణాలను ఇవ్వాలని ప్రభుత్వాలు మొరపెట్టుకున్న బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదు. చిన్నా, సన్న కారు రైతులందరితోపాటు భూములు ఉన్న రైతులందరికీ బ్యాంకు రుణాలు ఇవ్వాలని, కౌలు రైతులతో పాటు మొత్తం రైతంగానికి ఖరీఫ్ సీజన్ లో ఎరువులు, విత్తనాలు, పురుగుమందులతో పాటు బ్యాంకు రుణాలు, వ్యవసాయ పరికరాలు ఇవ్వాలని కోరుతున్నాము. ఎస్సీ, ఎస్టీ రైతులకు ఉచితంగా ఇవ్వాలని, ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకాన్ని తెలంగాణలో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్ జనార్ధన్, ఎ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు మామిడాల సోమయ్య , ఉపాధ్యక్షులు చిరబోయిన రాజయ్య, మామిడాల బాల మల్లేష్, సహాయ కార్యదర్శి పిన్నపు రెడ్డి రాఘవరెడ్డి, తమ్మిడి అంజయ్య, కోశాధికారి బర్మబాబు, జిల్లా నాయకులు ఇక్కిరి సహదేవ్, ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి గడ్డం నాగరాజు, పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి ఆర్ సీత, పి వై ఎల్ జిల్లా కోశాధికారి పగడాల శివ, డివిజన్ నాయకులు బుడిగె లక్ష్మయ్య, సమర సింహారెడ్డి, భూష శ్రీశైలం, బడికె ఉపేందర్ , ఇక్కిరిసిద్ధులు, గడ్డం మంకయ్య , కుర్రి మార్కండేయ, గోరుగంటి ముత్యాలు, సుంచు రాములు, తదితరులు పాల్గొన్నారు.



## మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ

**మొదటిపేజీ తరువాయి..** ప్రగడవరం. గత 40 ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో ఉన్న సుధాకర్‌పై రూ. కోటి రివార్డు ఉంది. 2004లో ప్రభుత్వంతో జరిగిన శాంతి చర్చల్లో ఆయన పాల్గొన్నారు. ఇంద్రావతి –టైగర్ రిజర్వ్‌లో మావోయిస్టు సీనియర్ నేతలు ఉన్నట్లు భద్రతా దళాలకు పక్కా సమాచారం అందడంతో.. డీఆర్‌జీ, ఎస్‌టీ–ఎఫ్ దళాలు ఆ ప్రాంతాన్ని దిగ్బంధించి తనిఖీలు మొదలుపెట్టాయి. ఈ క్రమంలో తెల్లవారుజామున దళాలు–మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఆపరేషన్‌లో కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ నేలకొరిగినట్టు సమాచారం. బీజాపూర్ ఎస్పీ డాక్టర్ జితేంద్ర యాదవ్ ఈ ఎన్‌కౌంటర్‌ను ధ్రువీకరించారు. అయితే సుధాకర్ మృతికి సంబంధించి ఎటువంటి ప్రకటను ఆయన జారీ చేయలేదు. బీజాపూర్ అడవుల్లో సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఎన్‌కౌంటర్ జరిగిన స్థలం నుంచి పెద్దమొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకొన్నారు.

## ఇథనాల్ కంపెనీకి వ్యతిరేక ఆందోళన

**మొదటిపేజీ తరువాయి..** మంది చిన్న ధన్వాడ, పెద్ద ధన్వాడ గ్రామాలకు చెందిన జయరాం రెడ్డి, రెహమాన్, నాగరాజు, కురువ చెన్నయ్య, డీలర్ నాగరాజు, నరసింహ, కురువ నారాయణ, కురువ శివన్న, కొంకల నరసింహ, కెఎంఎస్ శ్రావణ్, వీరన్న, రాజేంద్ర ప్రసాద్ అ నే రైతులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు.

## మొక్కలు నాటుదాం.. పర్యావరణం కాపాడుదాం

**మొదటిపేజీ తరువాయి..** ప్రతి ఒక్కరు గుర్తించారని అన్నారు. ఒక చెట్టు– తన జీవిత కాలంలో 50 నుండి వంద సంవత్సరాల కాలంలో రూ. 10 లక్షలు విలువైన ఆక్సిజన్ ప్రకృతికి అందిస్తుందన్నారు. వాతావరణంలో కార్బన్ డై ఆక్సైడ్ శాతాన్ని ఉష్ణోగ్రతను తగ్గిస్తాయన్నారు. పర్యావరణ సమతుల్యత లోపించడం వల్ల ప్రపంచవ్యాప్తంగా ప్రకృతి వైపరీత్యాలు సంభవించి వరదలు తుఫానులతో అపార నష్టాన్ని కలిగిస్తున్నాయన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెట్టు–ను అమ్మతో పోలుస్తూ ఏక్ పేడ్ మా కే నామ్ (అమ్మ పేరుతో ఒక చెట్టు– నాటండి) అని పిలుపునిచ్చారని గుర్తు చేశారు. చెట్లను పెంచడం వల్ల కలిగే లాభాలను మన పిల్లలకు నేర్పి వారిలో అవగాహన పెంచాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న 29 శాతం గ్రీనరీని స్వర్ణాంధ్ర విజన్ 2047 నాటికి 50 శాతం పెంచేలా పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతున్నామన్నారు. మొక్కలు నాటు–దాం వాటిని సంరక్షిద్దాం అనే వినాదంతో హరిత విస్తీర్ణాన్ని పెంచి ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములు అవుదామని మంత్రి సత్య కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ నేడు పర్యావరణ సమతౌల్యత దెబ్బ తినడం ద్వారా ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయన్నారు. బుడమేరుకు ఆకస్మిక వరదలు సంభవించి నష్టాన్ని కలిగించా యని ఉదహరించారు. పకృతిని దూరం చేయకుండా దగ్గరకు తీసుకుందాం అన్నారు. చెట్లను పెంచడం సామాజిక స్పృహగా భావించి ప్రకృతిని కాపాడుకుందాం అన్నారు. తాను ప్రకృతి ప్రేమికుడునని వసంత గ్రీన్ ప్రాజెక్ట్ పేరుతో పెద్దఎత్తున మొక్కలనునాటి సంరక్షిస్తున్నానని శాసనసభ్యులు అన్నారు. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ మానసిక వికాసానికి యోగాంధ్ర దోహదపడుతున్నట్లే పర్యావరణాన్ని కాపాడుకోవడానికి మొక్కలను నాటి పచ్చదనం పెంచుదామన్నారు. జిల్లాలో ప్రస్తుతం 11 శాతం ఉన్న గ్రీనరీని 33 శాతం పెంచేలా చర్యలు తీసుకుంటు–న్నామన్నారు. దీనిలో భాగంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పరిసరాలు, రహదారులకు ఇరుపక్కల, గ్రామపంచాయతీలు, అంగన్వాడీలు, దేవాలయాల ఆవరణలో అటవీ, పంచాయతీరాజ్, ఉపాధి హామీ శాఖల సమన్వయంతో ఈ ఏడాది 2 లక్షల 60 వేల మొక్కలను నాటేలా ప్రణాళిక రూపొందించుకుని అమలు చేస్తున్నామని కలెక్టర్ అన్నారు.

## నేటి నుంచి కాళేశ్వరం కమిషన్ విచారణ

**మొదటిపేజీ తరువాయి..** స్వీకరించి వాటి ఆధారంగా జస్టిస్ పిసి ఘోష్ క్రాస్ ఎగ్జామినేషన్ చేసిన సంగతి తెలిసిందే. విచారణలో భాగంగా కంట్రోలర్ అండ్ అడిటర్ జనరల్(కాగ్), నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ–(ఎన్‌డిఎస్‌ఎ) నివేదికలను కూడా కమిషన్ పరిగణలోకి తీసుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఆర్థిక మంత్రిగా వ్యవహరించిన ఈటల రాజేందర్‌ను శుక్రవారం కమిషన్ ముందు హాజరుకానున్నారు. ఈనెల 9వ తేదీ సోమవారం రోజున నీటిపారుదల శాఖ మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు కమిషన్ ముందుకు రానున్నారు. ఈనెల 11వ తేదీ బుధవారం రోజున మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును కూడా కమిషన్ విచారించనున్నది. రాజకీయప్రతినిధుల విచారణలు తదుపరి కమిషన్ తుది నివేదికను ఈనెలాఖరులోగా ప్రభుత్వానికి అందజేస్తుంది.

## 25 కోట్లమందిని పేదరికం నుంచి బయటపడేశాం

**మొదటిపేజీ తరువాయి..** మంత్రివర్గ సమావేశంలో మోదీ మాట్లాడుతూ.. ఉన్నతమైన లక్ష్యాలు నిర్దేశిరచుకొని.. వాటిని సాధించేందుకు ఉత్సాహంగా పనిచేయాలని సహచరులకు సూచించారు. ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.

## తొక్కిసలాట ఘనటపై పోలీసుల కేసు నమోదు

మొదటిపేజీ తరువాయి.. నమోదు చేసినట్లు– పోలీసులు వెల్లడించారు. నేరపూరిత నిర్లక్ష్యం కేసులో ఈ సంస్థలను నిందితులుగా పేర్కొని ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. మరోవైపు, ఈ కేసు దర్యాప్తును సీఐడీకి బదిలీ చేస్తున్నట్లు కర్ణాటక ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు కోర్టుకు ఇచ్చిన స్టేటస్ రిపోర్టులో ఈ విషయాన్ని ప్రభుత్వం పేర్కొంది. సీఐడీకి చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ ఈ కేసును దర్యాప్తు చేస్తుందని తెలిపింది. తదుపరి దర్యాప్తు కోసం సిట్‌ను ఏర్పాటు– చేయాలన్న ఆదేశాలతో పాటు ఎఫ్ఐఆర్ కాపీని సీఐడీకి అప్పగించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. ఈ విషాద ఘటనపై మెజిస్టీరియల్ విచారణ జరుపుతున్నట్లు– ప్రభుత్వం ప్రకటించింది. తొక్కిసలాటకు కారణాలేంటి? తలెత్తిన లోపాలు, జవాబుదారీతనం వంటి అంశాలను పరిశీలించేందుకు డిప్యూటీ– కమిషనర్, బెంగళూరు డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ 15 రోజుల్లోగా విచారణ చేస్తారని ప్రభుత్వం తెలిపింది. స్టేడియం వద్ద 2.5లక్షల మంది ప్రజలు గుమిగూడారని, బెంగళూరు నగర పోలీసుల నుంచి 1380 మంది సిబ్బంది, 13 కేఎస్‌ఆర్‌పీ ప్లాటూన్లు ని మోహరించి విస్తృత ఏర్పాట్లు– చేసినట్లు– ప్రభుత్వం తన నివేదికలో పేర్కొంది. కానీ, జనం భారీగా తరలిరావడంతో పలు గేట్ల వద్ద తొక్కిసలాట జరిగి 11మంది మృతిచెందగా.. 56మంది గాయపడ్డారని తెలిపింది.క్షతగాత్రుల్లో 50మంది అవుట్ పేషెంట్లుగా చికిత్స పొందగా, మరో ఆరుగురికి ఇంకా చికిత్స కొనసాగుతున్నట్లు– పేర్కొంది. స్టేడియం వద్ద పోలీస్ సిబ్బందితో పాటు– మూడు అగ్నిమాపక వాహనాలు, రెండు అంబులెన్స్‌లు, రెండు డి–శ్వాట్ యూనిట్లు–, ఒక నీటి ట్యాంకర్, కమాండ్ కంట్రోల్ వాహనం మోహరించినట్లు ప్రభుత్వం తెలిపింది.

## వచ్చే నాలుగేళ్లలో ఐదు కోట్ల మొక్కలు నాటడం లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి..** చెందుతోందని.. దీని పర్యావసానంగా ఇతర ప్రాంతాల్లో కూడా గ్రీన్ కవర్ పెరుగుతోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వానికి చెట్ల వల్ల ఉపయోగం తెలియదని.. వారికి చెట్లు నరకడం తప్ప చెట్లు పెట్టడం తెలియదని విమర్శించారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో వెళితే కింద రోడ్డుపై చెట్లు నరికేవారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వస్తుంటే ఎక్కడైనా ఒక్క చెట్టు తాము నరుకుతున్నామా అని ప్రశ్నించారు. కొన్ని దేశాల్లో చెట్లు నరికితే శాశ్వతంగా జైల్లో పెడతారన్నారు. చెట్లు నరికితే మనిషిని చంపినట్టే అని కొన్ని దేశాల్లో చట్టాలు కూడా ఉన్నాయన్నారు. నాలుగు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 37 శాతం గ్రీన్ కవర్ రావాల్సి ఉందన్నారు. జీవితంలో 10 చెట్లు కంటే ఎక్కువ పెట్టి పెంచుతున్నవారు ఉన్నారని.. అసలు చెట్లు పెంచని వారికి గాలి పీల్చే హక్కు ఎక్కడిది అని సీఎం చంద్రబాబు నిలదీశారు. అందుకే ఈ ఏడాది 5 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. రాష్ట్రంలో అడవులను 37 శాతానికి పెంచాల్సిన అవసరం ఉంది. అటవీ విస్తీర్ణం పెంచడంలో దేశానికే ఏపీ ఆదర్శంగా నిలవాలన్నారు.

## భూములు కోల్పోతున్న రైతులకు ఎకరానికి 40 లక్షల పరిహారం చెల్లించాలి



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 05 (యాదాద్రి భువనగిరి): ఆలేరు బి.ఆర్.స్ పార్టీ ఆలేరు నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్ గురువారం మాట్లాడుతూ గంధమల్ల ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న రైతులకు ఎకరానికి 40 లక్షల పరిహారం చెల్లించి త్వరితగతంగా పూర్తి చేయాలి. బస్వాపూర్ ప్రాజెక్ట్ లో ఇల్లు కోల్పోయిన బాధితులకు తొందరగా పరిహారం చెల్లించాలి. వీరారెడ్డిపల్లి గ్రామ రైతులు మూడు విధాలుగా భూములు కోల్పోయారు కాళేశ్వరం 15 ప్యాకేజీ కింద కాల్వలో భూములు పోయాయి మరియు ట్రిబుల్ ఆర్ రోడ్డులో రైతుల భూములు కోల్పోయారు. అలాగే ఇప్పుడు గంధ మల్ల ప్రాజెక్టులో దాదాపు 254 ఎకరాల భూమిని కోల్పోతున్నారు కాబట్టి తిరుమలాపూర్ వీరారెడ్డిపల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ లో వీరారెడ్డిపల్లి గ్రామాన్ని దత్తత తీసుకొని మరియు అక్కడే ఉన్న అంజన్న గుట్ట అభివృద్ధికి కోటి రూపాయలు సాంక్షన్ చేయాలని కోరుతున్నాము. అలాగే ఆలేరు నియోజకవర్గంలోని మున్సిపాలిటీలకు ఐదు కోట్లు మండల అభివృద్ధికి కోటి రూపాయలు గ్రామ అభివృద్ధికి ఎస్ డి ఎఫ్ నిధుల నుండి 50 లక్షలు సాంక్షన్ చేయాలి. తుర్కపల్లి మండల కేంద్రంలోని ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. తుర్కపల్లి మండలంలో ప్రభుత్వ ఇంటర్ డిగ్రీ కళాశాలు ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బానోత్ భాస్కర్ నాయక్, మండల నాయకులు వంకారి రమేష్, సిద్దె%శీ%కి మహేందర్, శ్యాగ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీబీనగర్ ఎయిమ్స్ హాస్పిటల్ వద్ద అన్ని రకాల బస్సులను ఆపాలి

- **పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు పంగ రవి**



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 05 (యాదాద్రి భువనగిరి జిల్లా): బీబీనగర్ మండలంలోని ఎయిమ్స్ వద్ద అన్ని రకాల బస్సులను ఆపాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పంగ రవి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ నుండి వరంగల్ జాతీయ రహదారి పక్కన పేరుకే జాతీయ స్థాయి పెద్ద ఆసుపత్రి తప్ప, ప్రయాణ సౌకర్యాలు ఏమాత్రం లేవని అన్నారు. హైదరాబాదు నుండి వచ్చే ప్రయాణికులు ఉప్పల్, ఘట్కేసర్ వరకు బస్సుల్లో వచ్చి, అక్కడ నుండి ప్రైవేట్ వాహనలకు రావలసి వస్తుంది. వరంగల్, జనగాం ప్రాంతాల నుండి వచ్చే వారు భువనగిరి, బీబీనగర్ వరకు వచ్చి, అక్కడ నుండి ప్రైవేట్ వాహనాలకు వెళ్ళవలసి వస్తుంది.'మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు'గా అసలే రోగాలు, నొప్పులతో ఆసుపత్రికి బయలుదేరిన ప్రయాణికులకు సరైన బస్సు సౌకర్యం లేక, ప్రైవేటు వాహనాలను ఆశ్రయించ లేక నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఆలేరు, భువనగిరి ఎమ్మెల్యేలు చొరవ చూపి బీబీనగర్ ఎయిమ్స్ హాస్పిటల్ వద్ద అన్ని రకాల ఆపేలా చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేశారు.

## అమీన్పూర్ మున్సిపాలిటీలో నూతనంగా రెండు గ్రామాలు విలీనం

- **అమీన్పూర్ మున్సిపల్ కమిషనర్**



అమీన్పూర్ / హైదరాబాద్ పల్స్ న్యూస్ ( జూన్ 05 ):అమీన్‌పూర్ మునిసిపాలిటీలోవిలీనమైన వాడక్‌పల్లి మరియు జనకంపేట్ గ్రామాల రికార్డులను అమీన్‌పూర్ మునిసిపల్ కమిషనర్ స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఈఈ, ఎఈ, టీపిఓ, మేనేజర్ మరియు ఎంపీఓ అమీన్ పూర్ పాల్గొన్నారు.

# గీతంలో జాతీయ చర్చాగోష్ఠి

**మల్టీడిసిప్లినరీ ఇంజనీరింగ్ లో ధోరణులు, ఆవిష్కరణలపై**

**ముఖ్య అతిథిగా లెఫ్టినెంట్ జనరల్ నీరజ్ వర్ష్నీ**

**వక్తలుగా వింగ్ కమాండర్లు, పరిశ్రమ నిపుణులు**

పటాన్చెరు / హైదరాబాద్ పల్స్ న్యూస్ ( జూన్ 05 ): నూతన విద్యా సంవత్సరం ఆరంభంలోనే, అధునాతన అంశాలపై అవగాహన కల్పించే జాతీయ చర్చాగోష్ఠికి హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ వేదిక కాబోతోంది. 'మల్టీడిసిప్లినరీ ఇంజనీరింగులో ధోరణులు, ఆవిష్కరణలు' అనే అంశంపై జూలై 10, 11 తేదీలలో ఒక జాతీయ స్థాయి చర్చాగోష్ఠిని నిర్వహించినున్నట్టు గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

రక్షణ, విద్య, పరిశ్రమల నుంచి ఆలోచనాపరులైన నాయకులను ఆహ్వానించి, ఇంజనీరింగ్ భవిష్యత్తును రూపొందిస్తున్న తాజా సాంకేతిక పురోగతిపై అంతర్దృష్టులను పంచుకునే వేదికగా ఈ చర్చాగోష్ఠిని ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమం వివిధ రంగాల మధ్య సహకారాన్ని పెంపొందించి, వినూత్న, బహుళ విభాగాల పరిష్కారాలపై చర్చలను ప్రేరేపిస్తుందని తెలిపారు.

ఈ రెండు రోజుల చర్చాగోష్ఠిలో ముఖ్య అతిథిగా ఎంసీఈఎంఈకి చెందిన లెఫ్టినెంట్ జనరల్ నీరజ్ వర్ష్నీ పాల్గొంటారని, అలాగే భారత వైమానిక దళానికి చెందిన వింగ్ కమాండర్లు పలువురు వక్తలుగా తమ ఆలోచనలను పంచుకుంటారని వివరించారు.

తొలి రోజు (జూలై 10న) ఉన్నత విద్య, ఏరోస్పేసులో విద్యా సలహాదారు ప్రొఫెసర్ శ్రీనివాసన్ సుందరరాజన్ 'వైమానిక యుద్ధానికి ఉద్భవిస్తున్న సాంకేతిక అవకాశాలు' అనే అంశంపై కీలకోపన్యాసం చేస్తారని తెలిపారు.

హైదరాబాదులోని భారత వైమానిక దళ అకాడమీకి చెందిన వింగ్ కమాండర్ శివంచల్ అస్థానే భారత వైమానిక దళంపై ప్రేరణాత్మక ప్రసంగాన్ని వెలువరించనున్నారు.

భారత నావికా దళంపై కమాండర్ రవి ప్రకాష్ సింగ్ తన అనుభవాలను పంచుకుని, యువ మనస్సులను ప్రేరేపిస్తారని తెలియజేశారు.

రెండో రోజు (జూలై 11న) భారత్ డైనమిక్స్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిరీష్ ఆర్. ప్రధాన్‌బీ హైదరాబాదులోని అడ్వాన్స్ డ్ సిస్టమ్స్ లాబొరేటరీ (ఏఎస్ఎల్) డైరెక్టర్ బి.వి. పాపారావుబీ హైదరాబాదు విశ్వవిద్యాలయం ఆచార్యుడు ప్రొఫెసర్ సిబా కె.ఉద్గాట ఉపన్యసిస్తారని పేర్కొన్నారు.

ఈ విశిష్ట వక్తలు రక్షణ ఆధారిత ఆవిష్కరణలు, ఉద్భవిస్తున్న సాంకేతికతలు, వాటి అంతర్-విభాగ అనువర్తనాలపై వారి దృక్పథాలను పంచుకుంటారని తెలిపారు. ఇది ప్రభావవంతమైన విద్యా-పరిశ్రమ భాగస్వామ్యాలతో పాటు పరిశోధనలో సహరించుకునేందుకు మార్గం సుగమం చేస్తుందని ఆశిస్తున్నామన్నారు.

ఈ చర్చాగోష్ఠిలో పరిశ్రమ నిపుణులు, విద్యావేత్తల ఉపన్యాసాలు, విశిష్ట సాయుధ దళాల అధికారుల ప్రేరణాత్మక ప్రసంగాలతో పాటు ముఖాముఖిలో సందేహాల నివృత్తి వంటివి ఉంటాయని వివరించారు. ఇందులో పాల్గొని, విజయవంతంగా పూర్తిచేసిన వారికి ప్రసంశా పత్రాలను ఇస్తామన్నారు. వివరాల కోసం డాక్టర్ జె. ప్రకాష్ శ్రీవాస్తవ, కార్యక్రమ సమన్వయకర్త, 90311 02477ని సంప్రదించాలని, లేదా %యంతీఅఝురఏస్త్రఝఎ.వంబ%కు ఈమెయిల్ చేయాలని సూచించారు.

# భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి కృషి

- **జూన్ 3 నుంచి జూన్ 20 వరకు ప్రతి మండలంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ**
- **మనిషికి ఆధార్ ఉన్నట్లు ప్రతి భూమికి భూధార్ వ్యవస్థ ఏర్పాటు**



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 05(కోహీర్ ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని కోహిర్ మండల కేంద్రం గురుజువాడ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన రెవెన్యూ భూ సదస్సుల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్వో. భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు మండల డిప్యూటీ తహసీల్దార్ వరప్రసాద్ తెలిపారు. గురువారం కోహిర్ మండలంలోనీ గురుజువాడ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన రెవెన్యూ భూ సదస్సుల కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ వరప్రసాద్ మాట్లాడుతూ..... భూ హక్కుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం వినియోగించుకొని జూన్ 03 నుంచి జూన్ 20 వరకు మండలంలోనీ ప్రతి గ్రామంలో సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, వీటి ద్వారా ప్రజల వద్దకు వెళ్లి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూదార్ నెంబర్ భూమికి సంబంధించిన అన్ని వివరాలతో అందించడం జరుగుతుందని అన్నారు. సాదా బైనమా దరఖాస్తులకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రస్తుతం భూమి ఎవరి కబ్జాలో ఉంటే పంచనామా నిర్వహించి స్థానికంగా విచారణ చేసి వారికి పట్టాలు అందించేందుకు చర్యలు చేపట్టి భూ సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. భూముల మ్యూటేషన్ సమయంలో కుటుంబ సభ్యులందరికీ తప్పనిసరిగా నోటీసులు జారీ చేయాలని, 30 రోజుల లోపు ఈ ప్రక్రియ పూర్తి చేసేలా చట్టంలో మార్పులు తీసుకొని వచ్చామని అన్నారు. భూ యాజమాన్య వివాదాలను గతంలో సివిల్ కోర్టులో మాత్రమే పరిష్కారం ఉండేదని, ప్రభుత్వం తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు రెవెన్యూ కోర్టులను మళ్లీ ప్రవేశ పెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వరప్రసాద్, వారి సంబంధిత అధికారులు, పంచాయతీ కార్యదర్శి బి. గీత, హెడ్మాస్టర్. ప్రభు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాడు మొక్కలు నాటిన డా. వేణుగోపాలకృష్ణ



నిర్మల్ జిల్లా, హైదరాబాద్ పల్స్ న్యూస్ (జూన్ 05): ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని మొక్కలు నాటి నిర్వహించారు. ప్రాతి ప్రాణి మనగడ సక్రమంగా సాగాలంటే ప్రయావరణం బాగుండాలి. ప్రకృతిని ప్రేమించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని డా.వేణుగోపాలకృష్ణ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో దయాలసిస్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. మొక్కలు నాటి,నీరు పోసి, ప్రకృతిని కాపాడుకుంటే ఆరోగ్యం బాగుంటుందని చెప్పారు. డా.వేణుగోపాలకృష్ణ తో పాటు వివేక్ కృష్ణ, ఉదయ చంద్ర, సిబ్బంది సాయితేజ, రంజిత్, స్రవంతి, మౌని క ప్రవీణ్, రంజిత్, రాకేష్ పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

- **విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన ఎంపీడీవో**



అచ్చంపేట, జూన్ 05 (హైదరాబాద్ పల్స్ న్యూస్): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోనివంగూర్ మండలం వెంకటాపూర్, గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగాఎంపీడీవో గన్నోజి బ్రహ్మాచారి విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పర్యావరణాన్ని పరిరక్షించేది విద్యార్థులేనని అన్నారు. వృక్షాలను రక్షించే బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉంటుందని అన్ని వర్గాల ప్రజలు వృక్షాల పెంపకం ను నైతిక బాధ్యతగా తీసుకోవాలని ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు. పర్యావరణం పట్ల అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇటీవల వెలువడిన10వ తరగతి ఫలితాల్లో టాపర్ గా నిలిచిన గ్రామ విద్యార్థి దిలీప్ కుమార్ ను సన్మానం చేశారు

# కాలుష్యంతో ఆరోగ్య సమస్యలు

- **ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగరాజు**
- **ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవం**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూన్ 05 (హైదరాబాద్ పల్స్ న్యూస్): ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మండలం అటవీశాఖ సెంట్రల్ పార్క్ లో ఇండియన్ స్కౌట్ అండ్ గౌడ్ ఫెలోషిప్ ఉమెన్స్ గిల్డ్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగరాజు పాల్గొని ప్రసంగించారు. పెరిగిపోతున్న కాలుష్యం వల్ల అనేక రకాల వ్యాధులు వస్తున్నాయని ప్లాస్టిక్ నిర్మూలనతోపాటు వినియోగాన్ని తగ్గించాలని పరిశ్రమల కాలుష్యం కూడా తగ్గాల్సిన అవసరం ఉందన్నారు. కాలుష్య నివారణ చర్యల వల్ల ప్రజల ఆరోగ్యాలను కాపాడుకునే వీలు ఉంటుందన్నారు. లేకుంటే ప్రమాదకరమైన పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని డాక్టర్ నాగరాజు హెచ్చరించారు. క్యాన్సర్ శ్వాస కోశ వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయని ఈ ప్రమాదం నుండి బయట పడాలి అంటే భావితరాల కోసమైనా నేటి తరాలు పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలని ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తి గా తగ్గించాలని పరిశ్రమల కాలుష్యాన్ని పూర్తిగా కట్టడి చేయాలని ఇందుకు అవసరమైన కాలుష్య నివారణ చర్యలు చేపట్టాలని డాక్టర్ నాగరాజు సూచించారు. ఎస్జీఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాసిం, కోశాధికారి చిట్టిమల్ల బ్రహ్మం చారి, ఉమెన్స్ గిల్డ్ కోఆర్డినేటర్లు ఎం. జ్యోతిరాణి, నసీం పాషా, జరీనా, అంజలి, సమ్మయ్య, వాకర్స్ దినేష్ , శ్రీనివాస్, కబ్స్ అండ్ బుల్ బుల్స్(బాల భటులు) తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాజు చేతుల మీదుగా సెంట్రల్ పార్క్ లో మొక్కను నాటారు. ఎస్ జి ఎఫ్ సభ్యులంతా సెంట్రల్ పార్కులోని వివిధ ప్రదేశాల్లో ప్లాస్టిక్ వేస్టేజ్ ని ఏరి అటవీ శాఖ సిబ్బందికి అప్పగించారు.

# బైంసా ఏరియా ఆసుపత్రిలో ఆరుదైన శస్త్ర చికిత్స

**మహిళ కడుపులో నుంచి 6 కిలోల కణితి తొలగింపు**

- **శస్త్ర చికిత్స నిర్వహించిన డా. అపూర్వ రజనీకాంత్, డా.ప్రీతి**



నిర్మల్ జిల్లా, హైదరాబాద్ పల్స్ న్యూస్ (జూన్ 05):
నిర్మల్ జిల్లా బైంసా ఏరియా ఆసుపత్రి వైద్య బృందం అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడారు. ముధోల్ మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన చిన్నమ్మ (58) అనే మహిళ తీవ్రమైన కడుపునొప్పి, శ్వాస తీసుకోవడం ఇబ్బంది తదితర అనారోగ్యపు సమస్యలతో ఆ స్వస్థత చెందింది. కుటుంబ సభ్యులు బాధిత మహిళను మూడు రోజుల క్రితం భైంసాలోని ఏరియా ఆసుపత్రికి వైద్య సే వల నిమిత్తం ఇన్ పేషెంట్ విభాగములో చేర్పించారు. సదరు మహిళకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన వైద్యాధికారులు బృందం బాధిత మహిళ కడుపులో 6 కిలోల బరువున్న కణితిని గుర్తించారు. గురువారం ఏరియా ఆసుపత్రి వైద్యాధికారిణుల బృందం డా. ఆ పూర్వ రజనీకాంత్, డా. ప్రీతిల నేతృత్వంలో బాధిత మహిళకు అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించారు. రెండున్నర గంటలపాటు కొనసాగిన శస్త్ర చికిత్సలో బాధిత మహిళ కడుపులో గల 6 కిలోల కణితిని తొలగించారు. శస్త్ర చికిత్స విజయవంతంగా చేపట్టామని, బాధిత మహిళ త్వరలోనే కొలుకోని ఆరోగ్యంగా డిశ్చార్జ్ అవుతుందని వైద్యాధికారిణుల బృందం వెల్లడించింది. అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించిన వైద్య బృందాన్ని ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డా. కాశీనాథ్ అభినందించారు.

# ఊపిరి పీల్చాలంటే మొక్కలు పెంచాలి

- **పాటంశెట్టి సూర్యచంద్ర సామాజిక ఉద్యమకారుడు**

జగ్గంపేట, జూన్ 05 (హైదరాబాద్ పల్స్ న్యూస్):
అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, మన



ఇంటి వద్దనే ఇంటిపంట ద్వారా ఆకుకూరలు కూరగాయలు పండించడం వల్ల ఆనందం, ఆరోగ్యం, ఆర్థికాభివృద్ధి జరుగుతుందని, తమ ఇంటి వద్ద నిర్వహిస్తున్న ఇంటిపంట,వర్మి కంపోస్ట్ విధానాలను స్వయంగా చూపిస్తూ వివరించారు. ప్రతి మనిషి రోజుకి 20 వేల నుండి 22 వేల సార్లు ఊపిరి తీసుకుని వదులుతామని మనం తీసుకునే గాలిలో ప్రాణవాయువైన ఆక్సిజన్ ని మొక్కలు ఇస్తాయని,మనం విడుదల చేసే కార్బన్ డయాక్సైడ్ మొక్కలు తీసుకుంటాయని మనిషి లేకపోయినా మొక్క పెరగగలదని, మొక్క లేకపోతే మానవులతోపాటు సకల జీవరాసులకు మనుగడ ఉండదని సూర్యచంద్ర స్పష్టం చేశారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం రోజున వనమహోత్సవం పేరుతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ఒక్క రోజులో కోటి మొక్కలు నాటాలని పిలుపునివ్వడం శుభపరిణామం అన్నారు. నాటిన ప్రతి మొక్క వృక్షం అయ్యేవరకు సంరక్షించే విధంగా నాటిన ప్రతి మొక్కకు ఒక కోడ్ నెంబర్ ఇచ్చే విధంగా ప్రతి మూడు నెలలకు ఆ మొక్క స్టేజ్ ఫోటో తో సహా ప్రభుత్వానికి నివేదించే విధంగా ఏర్పాటు చేసినట్లయితే వేల కోట్ల రూపాయలు ఆదాయం ప్రభుత్వం సృష్టించవచ్చని ఆ దిశగా ప్రభుత్వం ఆలోచించాలని హరితాంధ్రప్రదేశ్ సాధన అందరి బాధ్యతగా భావించాలని పాటంశెట్టి సూర్యచంద్ర కోరారు.

# గోవులను రక్షించాలని జిల్లా ఎస్పీ కి వినతి



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 05 (సంగారెడ్డి ప్రతినిధి):
గోవులను రక్షించాలని కోరుతూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఎస్పీ పరితోష్ సంగారెడ్డిలోని కార్యాలయంలో గురువారం వినతి పత్రం సమర్పించారు. చెక్ పోస్ట్ ల వద్ద వాహనాలను ప్రత్యేకంగా తనిఖీ చేయించాలని ఎస్పీని కోరారు. ధర్మప్రసార స్టేట్ కో కన్వీనర్ సుభాష్ చందర్, జిల్లా అధ్యక్షులు పవన్, రాష్ట్ర నాయకులు బ్రహ్మానంద గౌడ్, నాయకులు ప్రకాష్, రవి, బజరంగ్ దళ్ నాయకులు ప్రభు గౌడ్, సురేష్, మనోజ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ఉమామహేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు మా భూములు ఇవ్వం





- మా ప్రాణాలు పోయినా సరే భూములు ఇవ్వం
- అధికారులకు రైతులు తేల్చి చెప్పిన ఘటన

అచ్చంపేట, జూన్ 05,(హైదారాబాద్ పల్స్ న్యూస్): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం అనంతవరం గ్రామంలో ఉమామహేశ్వర ప్రాజెక్టు భూసేకరణ సర్వేను రైతులు అడ్డుకున్నారు. బలవంతంగా ప్రాజెక్టుల కోసం పంటలు పండే భూమిని సేకరించడం అన్యాయమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేశారు. తమ భూములలో ఎలాంటి అనుమతులు లేకుండా పోలీసు బలగాలతో సర్వే చేయడానికి వచ్చిన అధికారులను, విత్తనాలు వేసేసమయంలో భూములు సర్వే చేయొద్దని గురువారం రైతులు అడ్డగించారు. అనంతవరం గ్రామ శివారులో ఉమామహేశ్వర లిఫ్ట్, ఇరిగేషన్, ప్రాజెక్టు కోసం భూసేకరణలో భాగంగా భూ సర్వే చేయడానికి వచ్చిన అధికారులను ప్రాజెక్టు ఎక్కడైతే ప్రారంభమైతుందో అక్కడి నుండి భూసేకరణ జరిగితే బాగుంటుందని విత్తనాలు వేసే సమయంలో ఇలా భూసేకరణ సమయంలో సర్వే చేయడం ఏంటని అధికారులను గ్రామస్తులు నిలదీశారు. ప్రాణాలనైనా పోగొట్టుకోడానికైనా సిద్ధంగా ఉన్నామని తమ భూములు మాత్రం ఇవ్వమని గ్రామస్తులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భూములు కోల్పోతున్న ప్రజలు అధికారులకు వత్తాసు పలుకు తున్న పోలీసులు ఆ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## మహీంద్రా పరిశ్రమలో సి.ఐ.టి.యు విజయం

- ఒక్క ఓటుతో ఓడిన ఐ.ఎన్.టి.యు.సి




హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 05 (జహీరాబాద్ ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మహీంద్రా అండ్ మహీంద్రా పరిశ్రమలో గుర్తింపు పొందిన కార్మిక సంఘాల ఎన్నికలు గురువారం జరిగాయి. సి.ఐ.టీ.యూ నుండి రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు పోటీ చేయగా ఐ.ఎన్.టి.యు.సి తరపున కనీస వేతన మండలి చైర్మన్ జానకి ప్రసాద్ బరిలో దిగారు. సిఐటీయూ కు 270ఓట్లు, ఐ.ఎన్.టి.యు.సి 269 ఓట్లు వచ్చాయి. దింతో సిఐటీయూ ఒక్క ఓటుతో విజయం సాధించగా, ఐ.ఎన్.టి.యు.సి ఒక్క ఓటు కారణంగా ఓటమి చవిచూసింది. విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. స్వీట్స్ పంచి టపాసులు పేల్చిన కార్మికులు చుక్కరాములుకు విజయతిలకం దిద్దారు. ఈ విజయం కార్మికులకే అంకితం అని అధ్యక్షులు చుక్కరాములు అన్నారు. ఒక్క ఓటుతో ప్రభుత్వాన్ని ఓడగొట్టమని అయన పేర్కొన్నారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని పేర్కొన్నారు. అధికార భలం చూపినా కార్మికులు తమవైపే నిలిచారన్నారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ చుక్క రాములుతో పాటు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేష్, కార్యదర్శి జి.సాయిలు, నాయకులు ఎస్.మహిపాల్, కనకారెడ్డి, పి.రాజిరెడ్డి, మాణిక్, నరేష్, మహీంద్రా అండ్ మహీంద్రా కార్మికులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాలుష్య రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి





- ఎంపీపీ తోట రవి

కిర్లంపూడి, జూన్ 05 (హైదరాబాద్ పల్స్ న్యూస్):
కాలుష్య రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని కిర్లంపూడి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు తోట రవి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన కిర్లంపూడి కొక్కొండ రామ శేషగిరిరావు పంతులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోనూ, మండల పరిషత్ కార్యాలయంలోనూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తోట రవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.
సందర్భంగా తోట రవి మాట్లాడుతూ మనిషి లేకపోయినా మొక్క పెరగగలదని, మొక్కలు లేకపోతే మానవులతో పాటు సకల జీవరాసులు మనుగడ కష్టమన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా, విధిగా మొక్కలు నాటడమే కాకుండా, వాటి సంరక్షణ బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఎస్ఎంసి చైర్మన్ ఆళ్ల బాబులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎంపీడీవో బాబు శెట్టి హరికృష్ణ, డిప్యూటీ ఎంపీడీఓ, ఎన్ సత్య ప్రసాద్, ఏపీవో నాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్య ప్రకాశరావు.

## వన్ నేషన్ వన్ ఏలక్షన్



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 05 (యాదాద్రి భువనగిరి జిల్లా): గురువారం నాడు ఈ సమావేశం భువనగిరి పట్టణంలోని ఎస్ ఆర్ కె మినీ ఫంక్షన్ హాల్ లో వన్ నేషన్ వన్ ఏలక్షన్ జిల్లా సమావేశం వన్ నేషన్ వన్ ఏలక్షన్ జిల్లా కన్వీనర్ చందా మహేందర్ గుప్తా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య ఆతిథి గా గట్టు కార్తీక్ కూమార్ విచ్చేసి మార్గనిర్దేశం చేశారు.వన్ నేషన్ వన్ ఏలక్షన్ జిల్లా కో కన్వీనర్ పీసరి తిరుమల్ రెడ్డి, వివిధ మండల %డ% పట్టణ అధ్యక్షలు, మండల %డ% పట్టణ కన్వీనర్ లు, కో కన్వీనర్ లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి టాప్ ప్రియార్టీ ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- ప్రారంభోత్సవంలో పాల్గొన్న వైద్య మంత్రి దామోదర



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 05 (జహీరాబాద్ ప్రతినిధి):
విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రియార్టీ ఇస్తోందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని పల్లవి స్కూల్ ను రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ లు విజిట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, టీచర్ల నియామకాలు, గురుకులాలలో మౌలిక వసతులు కల్పించి విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించి విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్నారు. విద్యకు సంబంధించి ఎన్నో నూతన సాంకేతిక విధానాలు అమలులోకి వచ్చినందున వాటిని సద్వినియోగం చేసుకొని విద్యావంతులు కావాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు పాఠశాలల్లో డ్రాప్ అవుట్ లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వం రూపొందించిన కార్యక్రమాలు ప్రజల సహకారం లేకపోతే అవి విజయవంతం కావన్నారు. ప్రభుత్వ పథకాల అమలుకు ప్రతి ఒక్కరు తమ సహకారం అందించాలని కోరారు. రాష్ట్ర ఆర్టీసీ నష్టాల ఊబిలో నుంచి లాభాల బాట పట్టిందని పొన్నం ప్రభాకర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే ఆర్టీసీని లాభాల బాటలోకి తెచ్చామని సంతోషం వ్యక్తం చేశారు.ఆర్టీసీ సిబ్బందికి శాఖ పరంగా ఇచ్చే సదుపాయాలన్నీ ఇస్తూ వారికి అన్ని సౌకర్యాలు సమకూరుస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఉపయోగకరంగా మారిందన్నారు.మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు డ్వాక్రా మహిళా గ్రూపు సభ్యులకు అద్దె ప్రాతిపదికన ఆర్టీసీ బస్సులను సమకూరుస్తున్నామన్నారు. ఇప్పటికే 150 బస్సులను మహిళా సంఘాలకు ఇచ్చామని త్వరలోనే మరో 400 బస్సులు వారికి ఇస్తామన్నారు.హైదరాబాదులో కాలుష్య నివారణ కోసం త్వరలోనే 2800 ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తెస్తామన్నారు. ప్రస్తుతమున్న డీజిల్ బస్సులను ఓఆర్ఆర్ అవతల ప్రయాణించే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజలకు రవాణా సౌకర్యాలు కల్పిస్తున్న ఆర్టీసీ బస్సులు పబ్లిక్ లైఫ్ లైన్ బస్సులుగా ఆయన అభివర్ణించారు. పర్యావరణాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కాలుష్యం నివారణ కోసం ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలని మంత్రి పిలుపునిచ్చారు. కాలుష్యం వల్ల అనేక అనర్థాలు జరుగుతాయని ఆరోగ్యాలు కాపాడుకునేందుకు మొక్క నాటడం దినచర్యలో భాగం చేసుకోవాలన్నారు. మంత్రి స్వయంగా మొక్క నాటారు. ఈ సమావేశంలో ఎంపి సురేష్ శెట్కార్, ఎమ్మెల్యే మాణిక్ రావు, రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఎస్.ఉజ్వల్ రెడ్డి, సిడిసి చైర్మన్ ముభిన్, ఎంపి కార్యాలయ ఇంచార్జి శుక్లవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంతరావు పాటిల్, బి.శ్రీనివాస్ రెడ్డి, పి.నర్సింహారెడ్డి, రామలింగారెడ్డి, మంకాల్ సుభాష్, కె. భాస్కర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, గుండారెడ్డి, నర్సింహా రెడ్డి, అప్పారావు అశోక్, మల్లన్న పాటిల్, రాములు, మల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జగన్మోహన్, హర్షవర్ధన్ రెడ్డి, మల్లికార్జున్, నాగిరెడ్డి, అశ్విన్ పాటిల్, జగదీశ్వర్ రెడ్డి, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.



## చెట్లతోనే మానవాళి మనుగడ డిప్యూటీ తహసీల్దార్ వరప్రసాద్

- హరితా పచ్చదనమే లక్ష్యం
- నాటిన మొక్కల పరిరక్షణ బాధ్యత అందరిదీ



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 05 (జహీరాబాద్ ప్రతినిది): జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని కోహిర్ మండల కేంద్రంలో నీ గురుజవాడ గ్రామంలో పంచాయతీ ఆవరణలో మొక్క నాటిన డిప్యూటీ తహసీల్దార్ వరప్రసాద్ పంచాయతీ కార్యదర్శి, బి.గీత, చెట్లతోనే మానవాళి మనుగడ సాధ్యమని, హరితా లక్ష్య సాధనలో భాగంగా ప్రతి ఒక్కరూ . మొక్కలను నాటడమే కాకుండా వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం %డ% వన మహోత్సవం సందర్భంగా గురువారం గురుజువాడ గ్రామంలో పంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు, పచ్చదనం పెంపుదలకు కట్టుబడి ఉన్నామంటూ స్థానికులతో మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణ ప్రతి ఇంటి నుంచే ప్రారంభం కావాలన్నారు. ప్లాస్టిక్ వినియోగానికి అందరూ దూరంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పచ్చని చెట్టుతోనే మానవాళి మనుగడ సాధ్యమని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వరప్రసాద్, పంచాయతీ కార్యదర్శి బి. గీత, మాజీ సర్పంచ్, నిరంజన్, నాయకులు, రామ్ రెడ్డి, కయ్యసర్, అధికారులు, మరియు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editors Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.